## కోర్టు ఉన్నత స్థాయి కమిటీ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రాజగోపాల్

సూర్యాపేటసిటీ, అక్టోబర్ 7 : సూర్యాపేట జిల్లా కోర్టుల్లో కోర్టు కమిటీ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కోర్టు జడ్జి రాజగోపాల్ శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు విధానం, కోర్టుల సమన్వయం, శిక్షల అమలు, జైళ్ల నిర్వహణ, కోర్టు భవనాలకు సంబంధించిన సమస్యలు, కోర్టు సమన్వయం, లోక్ అదాలత్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ కోర్టుల్లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని, బడ్జెట్‌ను కేటాయించి పనులను పూర్తి చేస్తామన్నారు.

**పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు..**

సెప్టెంబర్ నెలలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో జిల్లా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రణాళిక ప్రకారం కేసులను విభజించి 18 వేలకు పైగా కేసులను పరిష్కరించడం జరిగింది. ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బాగా పని చేసినందున ఎక్కువ కేసులను పరిష్కరించగలిగినట్లు జిల్లా జడ్జి రాజగోపాల్ తెలిపారు. ఈ మేరకు పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ పలువురికి రివార్డు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సురేశ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.అనిత, ట్రెజరీ అధికారి రవికుమార్, డీఎస్‌పీ సతీశ్‌కుమార్, జైల్ అధికారులు పాల్గొన్నారు.

# సోలిపురం వంతెనకు ₹4 కోట్లు


బ్రిడ్జి నిర్మించనున్న ప్రాంతం

### తీరనున్న వాగు కష్టాలు

### నెరవేరుతున్న ఎన్నికల హామీ

### దశాబ్దాల ఇక్కట్లకు మోక్షం

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మునుగోడు, అక్టోబర్ 7 : పాలకులు మారినా ప్రభుత్వాలు మారిన ఆ గ్రామ ప్రజలు పడే బాధలు మాత్రం తీరలేదు. కొన్నేండ్లుగా ఆ గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులకు అదే ఎన్నికల హామీగా మిగిలిపోయింది. 2018 సాధారణ ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి సోలిపురం వాగుపై తన సొంత నిధులతో బ్రిడ్జి నిర్మిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన హామీని నేరవేర్చలేదు. 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో సోలిపురం గ్రామానికి రాజగోపాల్ రెడ్డి ఉప ఎన్నికల ప్రచారానికి రాగా ఆ గ్రామ ప్రజలు ఆయనను గ్రామంలోకే రానీయ్యలేదు.

**బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే..**

ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించిన పక్షంలో మునుగోడు మండల కేంద్రం నుంచి సోలిపురం గ్రామం మార్గం మధ్యలో బ్రిడ్జి నిర్మాణం కోసం దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతానంటూ మంత్రి జగదీశ్‌రెడ్డి స్వయంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర స్థాయి నీటి పారుదల అధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు రూపొందించిన డీపీఆర్‌ను మంత్రి స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు వెళ్లి విషయాన్ని వివరించగా స్పందించిన సీఎం కేసీఆర్ సోలిపురం బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం ఆదేశానుసారం శనివారం అధికారులు రూ 404.50 లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి ఉత్తర్వులు జారీ కావడంతో సోలిపురం గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**తప్పిన ఎదురు చూపులు..**

నియోజక వర్గ కేంద్రానికి 3 కిలోమీటర్ల దూరంలో సోలిపురం గ్రామం ఉంటుంది. గ్రామానికి వెళ్లే మార్గంలో ఒక వైపు వాగు ఉంటుంది. ఎండకాలంలో మాత్రమే ఆ వాగులో నుంచి రాకపోకలు చేసే వీలుంటుంది. వానకాలంలో వాగు ఉధృతికి దాటలేని దుస్థితి. దాంతో 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న మునుగోడుకు వెళ్లాలంటే చండూరు మండలం బోడంగిపర్తి మీదుగా 10 కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి ఉంటుంది

**మంత్రులకు కృతజ్ఞతలు..**



సోలిపురం గ్రామ ప్రజలు సరైన మార్గం లేకపోవడంతో వానకాలంలో అవస్థలు పడే వారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీలను పూర్తి చేస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

–బండా పురుషోత్తంరెడ్డి,
బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మునుగోడు

## రైతులకు అండగా నిలిచింది సీఎం కేసీఆరే

● జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్

సూర్యాపేట, అక్టోబర్ 7 : రాష్ట్రంలో వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతులకు అన్ని విధాల అండగా నిలిచింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ అన్నారు. జడ్పీ వైస్ చైర్మన్ అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో 6వ స్థాయి సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష రూపాయల లోపు పంట రుణ మాఫీ చేయడంతో పాటు రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు సీఎం కేసీఆర్ తీసుకువచ్చారన్నారు. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను పండించాలని అప్పుడే గిట్టుబాటు అవుతుందని చెప్పారు. సమావేశంలో జడ్పీ సీఈఓ సురేశ్, జానిమియా పాల్గొన్నారు.

## నల్లగొండ కళాభారతి నిర్మాణానికి రూ.93 కోట్లు

నీలగిరి, అక్టోబర్ 7 : నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాభారతి(టౌన్‌హాల్) నిర్మాణానికి అవసరమైన రూ. 93 కోట్లను విడుదల చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 2న నల్లగొండ పట్టణ పర్యటనకు వచ్చిన మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి కళాభారతి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న టౌన్‌హాల్ శిథిలావస్థకు చేరింది. అయితే పోరాటాలతో పాటు కళలకు పుట్టినిల్లుగా ఉన్న నల్లగొండ జిల్లాలో కళాభారతి ఏర్పాటు అవసరాన్ని గుర్తించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం అత్యాధునిక సదుపాయాలతో కూడిన కళాభారతి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దాంతో పాటు నిధులు కూడా విడుదల కావడంతో జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కళాభారతి నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఆధునిక టెక్నాలజీతో, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా నిర్మాణం చేపట్టనున్నారు. ఏడాదికాలంలో కళాభారతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారు.

## అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

● మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ


13వ వార్డు గాంధీనగర్‌ను సందర్శిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 7 : రాష్ట్రంలో పల్లెలు, పట్టణాలను అభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డు గాంధీనగర్‌ను సందర్శించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కృషితో సూర్యాపేట పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు ఎస్‌కె.రఫీ, బీఆర్ఎస్ నాయకులు బాలెంల ఉప్పలయ్య, గ్యార కనకయ్య, జానీ పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలి

● కలెక్టర్ ఎస్.వెంకట్రావ్


అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, అక్టోబర్ 7 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులతో గృహలక్ష్మి, బతుకమ్మ చీరెల పంపిణీ, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్, సంపద వనాలు, నర్సరీలు, గ్రామ పంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రిపేర్, కొత్త భవనాల నిర్మాణం పనులను ఆయన అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో జరుగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు పని తీరును సమీక్షించాలన్నారు. కొత్త మండలాల్లో నూతన పీహెచ్‌సీలకు కావాల్సిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్‌ఓ సతీశ్‌కుమార్, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, డీపీఓ యాదయ్య, డీఏఓ రామారావునాయక్, డీహెచ్‌ఓ శ్రీధర్‌గౌడ్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ హర్షవర్ధన్, శిరీష, దయానందరాణి, తిరుపతయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ భిక్షం, జడ్పీటీసీ అనిత

## నిరుపేదల ఆత్మ గౌరవానికే డబుల్ బెడ్రూం ఇండ్లు

- ఎంపీపీ భిక్షం, జడ్పీటీసీ అనిత

పెన్‌పహాడ్, అక్టోబర్ 7 : నిరుపేదలు ఆత్మగౌరవంతో బతికేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకాలు తీసుకువచ్చినట్లు ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య తెలిపారు. శనివారం మండలంలోని చీదెళ్లలో నిర్మించిన 125 డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి లాటరీ పద్ధతిలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో వారు మాట్లాడారు. గ్రామంలో ఇంకా ఇండ్లు లేని పేదలు ఉంటే మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో గృహలక్ష్మి పథకం ద్వారా ఆదుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారామ్‌రెడ్డి, నాతాల జానకిరామ్‌రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఉప సర్పంచ్ బిజిగ గోపి, ఆర్‌ఐ మట్టయ్య, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, గుర్రం అమృతారెడ్డి, మహేంద్రరాజు, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బాదే ధర్మయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, చింత రాంబాబు, చినపంగి నర్సయ్య పాల్గొన్నారు.

**WANTED TRAINED TEACHERS**

1) To take IIT & NEET Foundation/Olympiad classes from class VI to X in Mathematics, Physics, Chemistry, and Biology.
**Remuneration :** Best in industry.
2) Trained Pre Primary, Primary & High School teachers for **Hindi, Telugu, Science, Social Studies, English, Art & Craft, and P.E.T.(Primary)**
3) **Dance and Vocal Music.**

Apply on or before **14th October, 2023** in person with Hand written application, mobile Number with latest Passport size Photograph along with all the Photostat copies of testimonials.
**Mode of Selection:** Written Test, Demo Class and Interview.

**Correspondent :**
**THE NALGONDA PUBLIC SCHOOL**
(Affiliated to CBSE, New Delhi)
# 6-2-907, Meerbagh Colony, Hyderabad Road, Nalgonda (T.S.)-508001.
Phone No. 08682 - 224784, Mobile No. 8309824107
Email: tnpsdes@gmail.com